క్లుప్తంగా

ఎంపీ పరామర్శ


పరామర్శిస్తున్న ఎంపీ నగేశ్

బజార్‌హత్నూర్: మండల కేంద్రానికి చెందిన కొరటల్‌వార్ చందబాయి, దిలారి మనోహర్‌లు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేశ్ శనివారం గ్రామానికి చేరుకుని వారి కుటుంబసభ్యులు అమర్, అజయ్‌లను పరామర్శించారు. ఆయన వెంట మేకల వెంకన్న యాదవ్, పోరెడ్డి శ్రీనివాస్, చిలుక్కారి భూమన్న, తాటిపల్లి రాజు, కొత్త శంకర్, జీవీ రమణ పాల్గొన్నారు.

జైనథ్: మండలంలోని సాంగ్వి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ రమేశ్‌రెడ్డి తండ్రి కృష్ణారెడ్డి ఇటీవల మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న శనివారం కుటుంబసభ్యులను కలిసి పరామర్శించారు. ఆదిలాబాద్ డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి సైతం కుటుంబసభ్యులను పరామర్శించారు.

'రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది'


రైతుతో మాట్లాడుతున్న కంది శ్రీనివాసరెడ్డి

ఆదిలాబాద్‌రూరల్: వరదలతో నష్టపోయిన బాధితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఆదిలాబాద్ కాంగ్రెస్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని పిప్పల్‌దరి, సాలెగూడ, శివగూడ, లింగుగూడ, మామిడిగూడ, అంకోలి గ్రామాలలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు. దెబ్బతిన్న పంటపొలాలను పరిశీలించారు. బాధిత రైతులకు ధైర్యం చెప్పారు. ప్రతీరైతును ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. పిప్పల్‌దరిలో పంట నష్టపోయిన పేద బాధిత రైతు కైలాస్‌కు తక్షణ సాయం కింద రూ. 5వేలు అందించారు.

ప్రహరీ కూల్చివేత


కూల్చివేతను పరిశీలిస్తున్న అధికారులు


కైలాస్‌నగర్: ఆదిలాబాద్ పట్టణంలోని బృందావన్ కాలనీలో రోడ్డును కబ్జా చేసి అక్రమంగా చేపట్టిన ప్రహరీ నిర్మాణాన్ని మున్సిపల్ అధికారులు శనివారం కూల్చివేశారు. తంతోలి గ్రామానికి వెళ్లే రోడ్డును ఆనుకుని ఉన్నటువంటి కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాన్ని కాజేసేందుకు ఓ వ్యక్తి అక్రమంగా రోడ్డును కబ్జా చేసి ప్రహరీ నిర్మించారు. దీంతో కాలనీవాసులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ సీవీఎన్. రాజు, టీపీవో సుమలత తమ సిబ్బందితో కలిసి అక్కడికి చేరుకుని జేసీబీ సాయంతో ప్రహరీ కూల్చివేశారు.

ఎంపీడీవో కార్యాలయానికి పోటెత్తిన ప్రజలు


ఎంపీడీవో కార్యాలయం ఎదుట ప్రజలు

జైనథ్: మండల కేంద్రానికి చెందిన గృహజ్యోతి, గృహలక్ష్మి లబ్ధిదారులు శనివారం ఎంపీడీవో కార్యాలయం వద్ద బారులు తీరారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి గ్రామంలో దండోరా వేయించడంతో ఒక్కసారిగా కార్యాలయానికి క్యూ కట్టారు. అర్హులు గంటల తరబడి పడిగాపులు పడాల్సి వచ్చింది. అధికారులు అటూ, ఇటూ తిప్పుతున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దరఖాస్తులు తీసుకొని లబ్ధికల్పించాలని ప్రజలు కోరుతున్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక


కండువా కప్పుతున్న ఆడే గజేందర్

తలమడుగు: మండలంలోని పల్లి(కె) గ్రామానికి చెందిన పది మంది బీఆర్ఎస్ నాయకులు శనివారం బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రేవంత్‌రెడ్డి ప్రజాపాలనలో ప్రజాసంక్షేమం అభివృద్ధి చూసి కాంగ్రెస్‌లో చేరడం జరిగిందన్నారు. గ్రామాభివృద్ధికి పూర్తి సాహకారం అందిస్తామన్నారు. మాజీ జెడ్పీటీసీ, గోక గణేష్ రెడ్డి, బొల్లారం బాబన్న, వెంకన్న యాదవ్, రాజారెడ్డి, పోతారెడ్డి, సంజీవ్, గంగారెడ్డి పాల్గొన్నారు.

వ్యాధుల కాలం.. జాగ్రత్త


వడ్డాడిలో వైద్య శిబిరం నిర్వహిస్తున్న సిబ్బంది

- వరుసగా కురుస్తున్న వర్షాలు
- జాగ్రత్తలు పాటించాలంటున్న వైద్యులు

తాంసి: వరుసగా కురుస్తున్న వర్షాలతో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండటంతో పాటు పరిశుభ్రత పాటించకపోవడం వలన దోమలు వ్యాప్తి చెంది రోగాలు వ్యాపిస్తాయి. దోమల, ఈగలు వృద్ధి చెందడంతో పాటు డెంగ్యు, మలేరియా వ్యాధుల ప్రతీ ఏటా విజృంభిస్తున్నాయి. ఇప్పటికే ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులు కిటకిటలాడుతున్నాయి. ప్రజలు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వైద్య సిబ్బంది ఆయా గ్రామాల్లో పర్యటిస్తూ.. వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు.

రోగాల వ్యాప్తికి అనుకూలం..

ప్రస్తుతం వరుసగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రతీ ఇంటిలో నీటి వినియోగం తక్కువగా ఉంటుంది. ఇళ్లలో ఉన్న ఖాళీగా ఉన్న డబ్బాలతో పాటు, కూలర్లు, చూట్టు పక్కల నిలిచిన మురుగునీటితో దోమల లార్వా వృద్ధి చెంది రోగాలు వ్యాపిస్తాయి. వీటితో పాటు తాగునీరు కూడా పైప్‌లైన్ లీకేజీలు, వరదనీటితో కలుషితం అవుతుంది. దీంతో డయేరియా ఎక్కువగా ప్రబలే అవకాశం ఉంది. దీంతో అధికారులు ప్రతీ మంగళవారంతో పాటు శుక్రవారం డ్రై డేలో భాగంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిత్యం అవగాహన కలిస్తూ పకడ్బందీ చర్యలు చేపడుతున్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

వరుసగా కురుస్తున్న వర్షాలతో వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉంది. ప్రజలు జాగ్రత్తలు పాటిస్తే వ్యాధులు దరిచేరవు. ఇప్పటికే ప్రత్యేక యాక్షన్ ప్లాన్ ద్వారా వారంలో రెండు రోజులు డ్రై డే నిర్వహించి పరిశుభ్రత, నీటి నిల్వ లేకుండా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం.

– శ్రావ్యవాణి మండల వైద్యాధికారి, తాంసి

తీసుకోవాల్సిన జాగ్రత్తలు..

- ఇంటి ఆవరణతో పాటు చుట్టూ పక్కల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. నీరు నిల్వ ఉంటనే వెంటనే తొలగించాలి.
- చెత్తతో పాటు అవసరం లేని వస్తువులు ఎప్పటికప్పుడు తొలగించి ఆవరణను శుభ్రంగా ఉంచుకోవాలి.
- వర్షాలతో చల్లని వాతావరణం ఉన్న దృష్ట్యా వెచ్చని వాతావరణంలో ఉండాలి.
- శుభ్రమైన నీటిని వేడి చేసి చల్లార్చి తీసుకోవడంతో పాటు, వేడి పదార్థాలు తీసుకోవాలి. ఆహారంపై ఈగలు, దోమలు వాలకుండా మూతలు పెట్టిఉంచాలి.
- బయట కల్తీ ఆహారం తగ్గించడంతో పాటు మాంసాహారానికి సైతం దూరంగా ఉండాలి.

అంబరాన్నంటిన క్రీడా సంబురాలు


క్రీడా పరుగును ప్రారంభిస్తున్న అధికారులు

ఉట్నూర్‌రూరల్: ఉట్నూర్ ఐటీడీఏ ఆధ్వర్యంలో శనివారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. కేబీ కాంప్లెక్స్ గేటు వద్ద జిల్లా గిరిజన సంక్షేమశాఖ డీడీ జాదవ్ అంబాజీ క్రీడాజ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఉత్సాహంగా కొనసాగిన పరుగు పీఎంఆర్సీ భవనానికి చేరుకుంది. హాకీ మంత్రికుడు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గిరిజన ఆదర్శ క్రీడా పాఠశాలు సత్ఫలితాలు ఇస్తున్నాయని పేర్కొన్నారు. వీటిని మరింత బలోపేతం చేసేందుకు పీవో ఐటీడీఏలతో కలిసి కృషి చేస్తానన్నారు. జాతీయస్థాయిలో పతకాలు సాధించిన 15 మంది క్రీడాకారులు, కోచ్‌లు శివకృష్ణ, శేఖర్‌లను ఘనంగా సన్మానించారు. అనంతరం హాకీ పోటీలను ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా గిరిజన క్రీడల అధికారి పార్థసారథి, ఏటీడీవో క్రాంతి, ఏవో వేణుమాధవ్, ప్రధానోపాధ్యాయులు ఉత్తం, గంగారాం, పీడీలు హేమంత్, లక్ష్మి, రవీందర్, జయవంత్, సునీత, స్వప్న, పాండు, కృష్ణ పాల్గొన్నారు.

డైట్ ప్రిన్సిపాల్‌కు సన్మానం


సన్మానిస్తున్న ఆర్జేడీ సత్యనారాయణ, సిబ్బంది

ఆదిలాబాద్‌టౌన్: ఆదిలాబాద్ పట్టణంలోని ప్రభు త్వ డైట్ కళాశాల ప్రిన్సిపాల్‌గా పనిచేస్తూ.. ఆదివారం పదవి విరమణ చేయనున్న మహబూబాబాద్ డీఈవో రవీందర్ రెడ్డిని డైట్ కళాశాల అధ్యాపకులు, సిబ్బంది శనివారం ఘనంగా సన్మానించారు. కళాశాలలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి వరంగల్ ఆర్జేడీ సత్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రవీందర్ రెడ్డి దంపతులను శాలువాతో సత్కరించారు. పూల మొక్క ను అందజేసి అభినందించారు. డైట్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ కిరణ్ కుమార్, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణకుమార్, డైట్ సూపరింటెండెంట్ మమత, శ్రీహరీబాబు, నవీన్ యాదవ్, రాజేశ్వర్, ఫహీం, తదితరులు పాల్గొన్నారు.

నేడు సైక్లింగ్ పోటీలు

ఆదిలాబాద్: జాతీయ క్రీడా దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో 25 సంవత్సరాల లోపు యువతకు సైక్లింగ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు డీవైఎస్‌వో జక్కుల శ్రీనివాస్ ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని, పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు తమ సొంత సైకిల్ వెంట తీసుకొని రావాలని సూచించారు. వివరాలకు 94949 56454 సంప్రదించాలన్నారు.

విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దాలి


ఎంఈవో కిషన్‌గుప్తాను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

బజార్‌హత్నూర్: ఉపాధ్యాయులు విద్యార్థులను ఉత్తములుగా తీర్చిదిద్దాలని ఎంఈవో కిషన్ గుప్తా అన్నారు. ఈనెల 31న పిప్రి జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా, మండల ఇన్‌చార్జి ఎంఈవోగా పదవి విరమణ చేస్తున్న కిషన్‌గుప్తాకు శనివారం ఉపాధ్యాయులు వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం చైర్మన్ మల్లేపూల నర్సయ్య, ప్రధానోపాధ్యాయులు భూమన్న, రాంకిషన్, కౌసల్య, రాజు, బాపురావ్, చందన్‌బాబు, లింగన్న, రమేశ్, ఆత్మారాం, నాయకులు కొత్త శంకర్, జల్కే పాండురంగ్, లక్కం శంకర్ పాల్గొన్నారు.

బస్సుకు ప్రమాదం

ఉట్నూర్‌రూరల్: మండలంలోని కొత్తగూడ చెక్‌పోస్టు వద్ద జన్నారం నుంచి ఉట్నూర్ వైపు వస్తున్న లహరి బస్సుకు ఉట్నూర్ నుంచి జన్నారం వైపు వెళ్తున్న ఐచర్ వాహనం ఢీకొనడంతో శనివారం ప్రమాదం చోటు చేసుకుంది. బస్సు వెనుక వైపు అద్దాలు పగిలిపోయాయి. ప్రయాణికులకు ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు.

సంక్షిప్త వార్తలు

నిరుపేద విద్యార్థులకు అండగా ఉంటాం

ఆదిలాబాద్: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసించే నిరుపేద విద్యార్థులకు అండగా ఉంటామని వ్యాపారవేత్త బచ్చు ప్రకాష్ అన్నారు. జిల్లా కేంద్రంలోని తాటిగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం రూ. 18 వేల విలువ చేసే 150 ప్లేట్లను విద్యార్థులకు పంపిణీ చేశా రు. తన తండ్రి బచ్చు మాధవ జ్ఞాపకార్థం ప్లే ట్లను పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు నారాయణ, ఉపాధ్యాయులు సంజయ్, రవీందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోకు సన్మానం

ఇంద్రవెల్లి: ఇంద్రవెల్లి ఎంపీడీవోగా విధులు నిర్వహించి పదవి విరమణ పొందిన భాస్కర్‌కు శనివారం ఘన వీడ్కోలు పలికారు. మండల కేంద్రంలోని కాగ్నే ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి డీఆర్‌డీవో రాథోడ్ రవీందర్ అధికారులు, నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఉట్నూర్ ఎంపీడీవో రాంప్రసాద్, ఎంపీవో జీవన్‌రెడ్డి, ఏపీవో జాదవ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

అడెల్లి దారిలో బురద తొలగింపు

బోథ్: మండలంలోని రఘునాథ్‌పూర్ గ్రామం నుంచి అడెల్లికి వెళ్లే దారిలో బురద పేరుకుపోవడంతో గ్రామస్తులు ఆడె గోపాల్‌తో పాటు పలువురు జేసీబీ సాయంతో శనివారం బురదను తొలగించారు. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మంజూరు చేసిన నిధులతో మొరం వేయనున్నట్లు గోపాల్ పేర్కొన్నారు.

రోడ్డుకు మరమ్మతులు

భీంపూర్: ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మండలంలోని పిప్పల్‌కోటి గ్రామ సమీపంలోని వేంకటేశ్వర ఆలయానికి వెళ్లే రోడ్డు పూర్తిగా గుంతలమయంగా మారింది. దీంతో గ్రామ యువకులు ముందుకు వచ్చి జేసీబీ సాయంతో మొరం వేసి గుంతలను పూడ్చారు. తమ సొంత ఖర్చులతో గ్రామాభివృద్ధిలో పాలుపంచుకోవడంపై పలువురు వారిని అభినందించారు.

గ్రామాల్లో ర్యాపిడ్ ఫీవర్ సర్వే

భీంపూర్: మండలంలోని లీముగూడ, అట్నంగూడ, గుబిడి, ధనోరతో పాటు పలు ఆదివాసీ గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది నిఖిల్ రాజ్ ఆధ్వర్యంలో శనివారం ర్యాపిడ్ ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వైద్య విస్తరణ అధికారి జ్ఞానేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్ష ఫీజు అందజేత

గుడిహత్నూర్: మండలంలోని మన్నూర్ జెడ్పీ పాఠశాలలో ఓపెన్ స్కూల్ ద్వారా పరీక్షలు రాయనున్న ఐదుగురు ఆదివాసీ నిరుపేద విద్యార్థుల ఫీజును ఆదిలాబాద్ లయన్స్ క్లబ్ చైర్మన్, మంద అశోక్, కార్యదర్శి దుర్గే భగవాన్, సభ్యుడు కరిమల్లై నూరాని నగదును పాఠశాల హెచ్‌ఎం సంతోష్ కుమార్‌కు శనివారం అందజేశారు.

గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

గుడిహత్నూర్: గణేష్ నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఇచ్చోడ సర్కిల్ సీఐ బండారి రాజు ఒక ప్రకటనలో తెలిపారు. ఉత్సవాల్లో డీజే, కలర్ లైట్లు, పేపర్స్ విసరడం, లేజర్ లైట్లు ఏర్పాటుచేయవద్దన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవన్నారు.

నేరడిగొండ: ఇచ్చోడ సర్కిల్ పరిధిలోని గుడిహత్నూర్, ఇచ్చోడ, నేరడిగొండ, సిరికొండ మండలాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరుపుకోవాలని ఇచ్చోడ సీఐ బండారి రాజు ఒక ప్రకటనలో కోరారు. ఉత్సవాల సమయంలో డీజే వినియోగించవద్దన్నారు.

ఇందిరమ్మ బిల్లుల జాప్యంపై ఫిర్యాదు

బేల: మండలంలోని కోగ్దూర్ గ్రామంలో మంజూరైన 40 ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల జాప్యంపై శనివారం ఎంపీడీవో మహేందర్‌కుమార్‌కు లబ్ధిదా రులు ఫిర్యాదు చేశారు. పునాదులు పూర్తయినప్పటికీ పంచాయతీ కార్యదర్శి ఫొటో తీయలేదన్నారు.

నోట్‌బుక్‌లు అందజేత

బేల: మండలంలోని వరూర్ (కొలాంగూడ) గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులకు అడనేశ్వర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నోట్‌బుక్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ సతీష్ పవార్ నోట్‌బుక్‌లను విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రమోద్‌రెడ్డి, కొడప అరుణ్, తేజ్‌రావు, గోడే విశాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయాలి'

నేరడిగొండ: గిరిజనుల మధ్య చిచ్చు పెడుతున్న ఎమ్మెల్యే తెల్లం వెంకట్‌రావు, మాజీ ఎంపీ సోయం బాపురావులను కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేయాలని తెలంగాణ గిరిజన శక్తి బోథ్ నియోజకవర్గ అధ్యక్షుడు సూరజ్ నాయక్ శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. వాస్తవాలు తెలియకుండా కొంత మంది వారి స్వార్థపూరిత ఆలోచనలతో కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు.

'ఆదివాసీ, లంబాడాల మధ్య చిచ్చుపెట్టొద్దు'


మాట్లాడుతున్న మహేందర్ జాదవ్

నేరడిగొండ: ఆదివాసీ, లంబాడాల మధ్య చిచ్చు పెట్టే ప్రయత్నాలు మానుకోవాలని లంబాడా ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు మహేందర్ జాదవ్ అన్నారు. ఎమ్మెల్యే తెల్లం వెంకట్‌రావు, మాజీ ఎంపీ సోయం బాపురావులు వేసిన పిటిషన్‌పై శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ప్రజా సమస్యలు, రైతు సమస్యలు పక్కదారి పట్టించేందుకే ఈ పిటిషన్లు వేస్తున్నారని విమర్శించారు. వ్యక్తిగత, రాజకీయ ప్రయోజనాల కోసం లంబాడా, ఆదివాసీలను విడదీస్తున్నారన్నారు. సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి రాథోడ్ పాండు నాయక్, మండల ఇన్‌చార్జి సందీప్ నాయక్, రమేశ్ నాయక్ పాల్గొన్నారు.

పూలాజీబాబా జయంతి వేడుకలు


పూజలు చేస్తున్న భక్తులు

తలమడుగు: మండల కేంద్రంలోని పరమాంస సద్గురు శ్రీ పూలాజీ బాబా ధ్యాన కేంద్రంలో శనివారం శ్రీ పూలాజీబాబా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బాబా చూపిన మార్గంలో నడుచుకోవాలన్నారు. నేటి మానవ జీవితంలో మనిషికి మనశ్శాంతి లేదన్నారు. గత 27 సంవత్సరాల నుంచి ప్రతీ సంవత్సరం ఆలయ వార్షికోత్సవం, బాబా జయంతి వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు కాటిపల్లి సురేశ్‌రెడ్డి, నీలగిరి అశోక్, సునీత రెడ్డి, రాధమ్మ, భోజమ్మ, అనిత, నారాయణ, కేశవ్, పోచ్చన్న పాల్గొన్నారు.

అభ్యంతరాలుంటే తెలియజేయాలి


ఇంద్రవెల్లి: మాట్లాడుతున్న ఎంపీవో భాస్కర్


ఓటరు జాబితాను పరిశీలిస్తున్న నాయకులు

ఇంద్రవెల్లి: ఓటర్ల లిస్ట్‌లో ఎలాంటి అభ్యంతరాలుంటే తెలియజేయాలని ఎంపీడీవో భాస్కర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆయా రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమయ్యారు. నాయకుల నుంచి అభిప్రాయాలను సేకరించారు. కార్యక్రమంలో ఎంపీవో జీవన్‌రెడ్డి, నాయకులు ఆర్క ఖమ్ము, మీర్జా యాకుబ్‌బేగ్, మహ్మద్ అంజద్, సుఫీయన్, మీర్జా జీలాని బేగ్, ఎండీ జహీర్ పాల్గొన్నారు.

నేరడిగొండ: స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండల ఓటరు జాబితాను శనివారం బీఆర్ఎస్ నాయకులు పరిశీలించారు. మండల కన్వీనర్ శివారెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో అర్హులైన ఓటర్లు జాబితాలో ఉండేలా పరిశీలన చేయడం జరిగిందన్నారు., కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, వైస్ ఎంపీపీ మహేందర్ రెడ్డి, మాజీ జెడ్పీటీసీ జహీర్, రవీందర్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, సురేందర్ రాథోడ్ పాల్గొన్నారు.

బేల: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం సమావేశం నిర్వహించారు. బేల, కొబ్బాయి గ్రామ పంచాయతీల్లో వార్డుల వారీగా సరిగా లేని ఓటరు జాబితాపై అభ్యంతరాలు తెలిజేయాలని బీఆర్ఎస్, బీజేపీ నాయకుల నుంచి ఎంపీడీవో మహేందర్‌కుమార్ ఫిర్యాదులు స్వీకరించారు. సమావేశంలో జైనథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ అల్లూరి అశోక్‌రెడ్డి, వైఎస్ చైర్మన్ సవాపురే విలాస్, నాక్లే రాందాస్, తదితరులు పాల్గొన్నారు.

బోథ్: ఓటరు జాబితాలో ఉన్న లోపాలు, సవరణలపై బోథ్, సొనాల మండలాల్లోని ఎంపీడీవో కార్యాలయాల్లో శనివారం ఎంపీడీవోలు రమేశ్, రాజేశ్వర్‌లు వివిధ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో రమేశ్ మాట్లాడుతూ.. ఓటరు జాబితాను పారదర్శకంగా, తప్పులు లేకుండా రూపొందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.

జైనథ్: మండలంలోని వివిధ పార్టీల నాయకులతో శనివారం ఎంపీడీవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలను వెల్లడించారు. ఎంపీడీవో మహేశ్‌కుమార్ మాట్లాడుతూ.. మండలంలోని ఆయా గ్రామాల్లో ఓటర్ల జాబితాను పరిశీలించాలన్నారు. ఏమైనా అవకతవకలు ఉంటే తెలియజేయాలని కోరారు. నాయకులు లోక కరుణాకర్ రెడ్డి, గడ్డం జగదీష్ రెడ్డి, మార్శెట్టి గోవర్ధన్ పాల్గొన్నారు.

ఆదిలాబాద్‌రూరల్: మండలంలోని రాజకీయ పార్టీల నాయకులతో శనివారం ఎంపీడీవో చాంబర్‌లో సమావేశాన్ని నిర్వహించారు. వారి నుంచి వచ్చిన అభ్యంతరాలను అధికారులు స్వీకరించారు. సమావేశంలో వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఇచ్చోడ: ఎన్నికల నిర్వహణకు రాజకీయ పార్టీల నాయకులు సహకరించాలని ఎంపీడీవో సత్యనంద్ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో నాయకులతో సమావేశం నిర్వహించారు. నాయకులతో సమావేశం నిర్వహించి అభ్యంతరాలను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఓటర్ జాబితాలో మార్పు చేసుకునే వారు సంబంధిత బీఎల్‌వోలకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ఘనంగా బలరాముడి జయంతి


రైతును సన్మానిస్తున్న నాయకులు

తాంసి: మండలంలోని జామిడి గ్రామంలో భారతీయ కిసాన్ సంఘ్ ఆధ్వర్యంలో శనివారం బలరాం జయంతిని ఘనంగా నిర్వహించారు. బలరాముడి చిత్రపటానికి పూజలు చేశారు. అనంతరం గ్రామానికి చెందిన రైతును ఇస్తారిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు భూమారెడ్డి, ఉమాకాంత్ రెడ్డి, రాఘువేందర్, రాజు, స్వామి పాల్గొన్నారు.

ఇచ్చోడ: మండలంలోని జామిడిలో శనివారం భగవన్ బలరాం జయంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా మాజీ అధ్యక్షుడు పాన్‌పట్టి మారుతి మాట్లాడుతూ.. బలరాముడు నాగలిని ధరిస్తారు కాబట్టి రైతు కుటుంబాలు ఆయనను పూజిస్తారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గడ్డం రాజరెడ్డి, సంజీవ్‌తోరే, గాయక్వడ్ రామేశ్వర్, హరన్ రామేశ్వర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

మహాధర్నా జయప్రదం చేయండి


నిరసన తెలుపుతున్న పీఆర్టీయూ నాయకులు

కైలాస్‌నగర్: సీపీఎస్ రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనే డిమాండ్‌తో సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద చేపట్టే మహాధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కొమ్ము కృష్ణకుమార్ పిలుపునిచ్చారు. శనివారం జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపానికి నివాళులర్పించి నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం సీపీఎస్ రద్దు చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహ స్వామి, గౌరవ అధ్యక్షుడు గోవర్ధన్, సభ్యులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం



మాట్లాడుతున్న శశికాంత్

తలమడుగు: ప్రతిఒక్కరికీ చట్టాలపై అవగాహన ఉండాలని తహసీల్దార్ రాజ్‌మోహన్, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటర్ కమిటీ సభ్యుడు ఐండ్ల శశికాంత్ అన్నారు. శనివారం మండలంలోని కుచులాపూర్‌లో పౌరహక్కుల దినోత్సవం పురస్కరించుకొని సమావేశం నిర్వహిచారు. ప్రతీ నెల ఒక గ్రామాన్ని ఎంచుకొని చట్టాలపై అవగాహన కల్పిస్తామన్నారు. ప్రజా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అవగాహన సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి వినోద్, గ్రామస్తులు పాల్గొన్నారు.

'పునరావాసం కల్పనకు కృషి'


గ్రామస్తులతో మాట్లాడుతున్న ఆడే గజేందర్

బజార్‌హత్నూర్: మండలంలోని బజార్‌హత్నూర్ సాగునీటి ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌తో ముంపునకు గురవుతున్న పాత దేగామ గ్రా మంలో 190 కుటుంబాలకు పునరావాసం కల్పించేందుకు కృషి చేస్తామని కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గం ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. ఇటీవల భారీ వర్షాలకు వరద నీరు ఇళ్లల్లోకి చేరి నిత్యావసర సరుకులు తడిసి పోయాయి. విషయం తెలుసుకుని శనివారం దేగామ గ్రామంలో బాధిత కుటుంబాలను పరామర్శించి భరోసా కల్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయం చైర్మన్ మల్లేపూల నర్సయ్య, మాజీ జెడ్పీటీసీ నారాయణ, పోరెడ్డి నారాయణ, జల్కే పాండురంగ్, విఠల్, పోతారెడ్డి, కిషన్, విజయ్ పాల్గొన్నారు.

గుడిహత్నూర్: గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. మండలంలోని కొలాంగూడలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సవరిస్తూ అన్నివర్గాల అభివృద్ధికి పాటుపడుతుందన్నారు. నియోజవర్గ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఆడే శీల, బాలాజీ సోంటక్కే, అంకతి సవితారవి, విష్ణుకాంత్, మాధవ్ ససానే పాల్గొన్నారు.